



కీర్తనలు

భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

భగవన్నామ సంకీర్తనలు








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in




అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరస్తు.

శ్రీ భగవన్నామ సంకీర్తనము

ముముక్షువులగు భక్తజనుల కత్యంతోపయోగమౌ

శ్రీ భగవద్దాసానుదాస దామెర్ల వీరరాఘవ దాసకృతము

విశాఖపట్టణమునందుండు

విన్నకోట అప్పల నరసింహులు గారి

స్వకీయ, శ్రీ శారదా మకుట ముద్రాక్షరశాలయందు


ముద్రింపించి ప్రచురింపబడినది.

మన్మథనామసంవత్సర ఆషాఢశు ౧౫ స్థిరవారము.

ఉపోద్ఘాతము.

ఈకలియుగమందలి జనులు అల్పాయుష్కులు బలహీనులు నగుట వలన వీరు తక్కిన యుగములలో వారివలె జపతపములు యజ్ఞయాగాదులు చేయలేకపోయినను భగవన్నామసంకీర్తనమునుమాత్రము చేసినయెడ తరింతురని పరమకారుణికుండగు భగవంతు డానతిచ్చియుండుటను బట్టి మనము అనుదినమును భగవన్నామసంకీర్తనము చేయుట ముఖ్యకార్యము. అట్టిసంకీర్తనము గాగతాళయుక్తమైన సంగీతరూపముగా నుండినయెడ నది భగవంతునకు చాల ప్రీతికరము. అయితే అనంతకళ్యాణగుణగణపరిపూర్ణుడగు భగవంతుని స్తుతియించుట మనకు శక్యమాయనితలంచెదరేమో- అట్లుగాదు. బ్రహ్మరుద్రాదులు సైతము వాని గుణములను సాంతముగా స్తుతిచేయలేకపోయినను శబరి, విభీషణుడు, కుచేలుడు, అక్రూరుడు మొదలగువారలు తమశక్త్యనుసారముగా భగవంతుని స్తుతిజేసి వాని దయకు పాత్రులుకాలేదా. కావున మనమును మనశక్తికి తగినటుల వానిని స్తుతియించుటయే ముఖ్యకార్యము. గనుక పరమదయాళుడగు భగవంతుడు అప్పుడప్పుడు తనస్మరణయందు నాకు బుద్ధినుదయింపజేసి అజ్ఞుడనయిన నానోట తన స్తుతిపూర్వకముగా నిర్వ్యాజకృపతో బయలువెడలించిన కొన్నికృతులును, కీర్తనలును సంగ్రహించి యీచిన్నిపుస్తకములో ముద్రించడమయినది. గానభక్తాగ్రేసరులు పెద్దలు పండితులు వీనిని బాల సంజల్పములట్లగైకొని వీనియెడంగల దోషములను గణనసేయక గుణలేశమేమైన నుండినయెడ దానినే పరిగ్రహించి సంతసింతురని పదింబదిగ ప్రార్థింపుచున్నాడను.

ఇట్లు శ్రీభగవద్దాసానుదాసుడు,
దామెర్ల వీరరాఘవదాసుడు.



శ్రీ ర స్తు

శ్రీమతే రామానుజాయనమః.

శ్రీ భగవన్నామ సంకీర్తనము.

శ్లో॥ లక్ష్మీనాథ సమారంభాం నాథ యామున మధ్యమాం।
అస్మదాచార్యపర్యంతాం వందే గురుపరంపరాం॥

శ్లో॥ నాహంవసామి వైకుంఠే నయోగిహృదయే రవౌ।
మద్భక్తా యత్రగాయంతి తత్ర తిష్ఠామి నారద॥

శ్లో॥ విష్ణోర్గానంచ నృత్యంచ పఠనంచ విశేషతః।
బ్రాహ్మణ్యం బ్రాహ్మణవర్ణానాం కర్తవ్యం హరికీర్తనం॥

శ్లో॥ శృణ్వన్ సుభద్రాణి రథాంగపాణేర్జన్మాని కర్మాణిచ యాని లోకే। గీతాని నామాని తదర్థకాని గాయన్విలజ్జో విచరేదసంగః॥

౧. స్వాచార్యస్తుతి- నాటరాగము- త్రిపుట తాళము.

పల్లవి॥ శ్రీతిరుక్కురుంగుడి, జియ్యరుపాదకం। జాతములేనాగతీ॥

అనుపల్లవి॥ పాతకములద్రుంచీ, పామరులనెల్ల। పూతాత్ములజేసి, పుణ్యపథము జూపు॥ శ్రీతిరు॥

చరణము॥ రెండువేదాంతములు, మెండుగదెలసిన। పండితులిరుగడల, బారులై కొలువగ। నిండోలగంబుండి, కుండలిపతిరూప। మండితులా యతి స, మ్రాట్టును చూపెడి॥ శ్రీతిరు॥ ౧॥

౨॥ కరుణతోడవేం। కటకృష్ణసంయమి। వరులు దయచేసిన, ప్రాప్తసర్వశ్రీకు। లురు వేంకటయోగి, వర నామధేయత। పరమోదారైకస్వ। భావులై వెలసిన॥ శ్రీతిరు॥

౩॥ దామెర్ల రాఘవ, దాసునిచేపట్టి। కామాదిషట్కము, కడదోలి
చి ప్రేమతో। స్వామిత్వమును జూపి, సంస్కారపంచక। మా
మీదకృపజేసి, అరసిరక్షించిన॥ శ్రీతిరు॥

౨. కేశవాది చతుర్వింశతి నామ సంకీర్తనము.

బెహాగు రాగము- ఆది తాళము.

పల్లవి॥ మనసా హరిస్మర। ఇను సేయవేవో॥ మనసా॥

అనుపల్లవి॥ అనుదినమును నీ। షత్యంతభక్తితో॥ మనసా॥

చరణము॥ మాధవ కేశవ, మధుసూదనా హరి। శ్రీధర వామన, శ్రీకృష్ణ
విష్ణోయని॥ మనసా॥

౨॥ నారాయణాచ్యుత, నారసింహోపేంద్ర। పురుషోత్తమాధో
క్షజ, వరపద్మనాభయని॥ మనసా॥

౩॥ గోవింద త్రివిక్రమ, దేవదేవానిరుద్ధ। పావన హృషీకేశ। వాసు
దేవయని॥ మనసా॥

౪॥ ప్రద్యుమ్న జనార్దన, రాఘవదాసావన। సద్యశ దామోదర।
సంకర్షణాయని॥ మనసా॥

౩. మానసబోధ- శ్యామకళ్యాణి రాగము- చాపు తాళము.

పల్లవి॥ మనసా శ్రీహరి, మరువకువేవో॥ మనసా॥

అనుపల్లవి॥ వనమున గృహమున, వనధులనుండిన॥ మనసా॥

చరణము॥ ధనకనకములను, ధాన్యములను జూచి। మనుట సతమనుచు,
మాయలబడివో॥ మనసా॥

౨॥ దారపుత్రాదులు, దంధననమ్మకు। తారకనామమె। తరణో
పాయము॥ మనసా॥

౩॥ ఎప్పుడు దలచిన, హితవునె గూర్చును। ముప్పున నిచ్చును, మో
క్షము సత్యము॥ మనసా॥

౪॥ దామెర్ల రాఘవ, దాసునిమాటలు। నీమముతోదుత, నెమరకు
మెచ్చుకో॥ మనసా॥

౪. శుద్ధసావేరిరాగము- ఖండజాతి- అటతాళము.

పల్లవి॥ ఓంనమోనారాయణాయయని, ఒక్కసారియైన ననవే మన
సా॥ ఓంనమో॥

అనుపల్లవి॥ స్నానసంధ్యాదికార్యములు, సర్వ సవనములు జపతపములు।
లోను గానవియెల్ల దీనికి, లోకువౌను గానని దెలసి॥ ఓంనమో॥

చరణము॥ ఘోరసంసారకూపములో, కూలివెలువడలేక జడులౌ । వా
రలెల్లను దీనిదలచుచు, నారకము తరియించిరనుచును॥

మిశ్రం॥ సారెకుసూరుల్వచించగను, చాల వినుచుండియున్ గనియున్।
కోరవేమె వెఱ్ఱిదానవయ్యొ, ధీరు వీరరాఘవదాసావనుని॥ ఓం॥

౫. తోడిరాగము- అటతాళము.

పల్లవి॥ నారాయణచరణౌ శరణం ప్రపద్యే॥ నారా॥

అనుపల్లవి॥ వారణప్రహ్లాదభక్తౌ, పన్నివారణపరౌ శ్రీమ॥ న్నారా॥

చరణము॥ ఇందిరాపరిచితౌభక్త, మందారౌ సుందరౌ శ్రీ॥ నారా॥

౨॥ సూరిజనసంస్తవనపాత్రౌ, శోకదురితలతా లవిత్రౌ॥ నారా॥

౩॥ పాతకాగ్రణి వీరరాఘవ, భక్తపాలనచణౌ శ్రీమ॥ న్నారా॥

---

౬. కళ్యాణిరాగము- ఆది తాళము.

పల్లవి॥ శ్రీమతే నారాయణాయ, శ్రీనివాసగురవేహారయేనమో॥ శ్రీ॥

అనుపల్లవి॥ వామనాయ దానవాచరాయ। వాలి రావణాది భంజనాయ।
సోమసూర్యలోచనాయ శ్రీమధు, సూదనాయ మాధవాయ
హాలినే॥ శ్రీమతే॥

చరణము॥ కేశవ గోవింద పద్మనాభ, కృష్ణవాసుదేవ భక్తవత్సల। శ్రీశ
శ్రీధర నృసింహ వరాహ, శేషశయన సామజరాజవరద। నా
శరహిత గుణదోషవర్జిత, నామరూపరహిత శ్రీద స్వప్ర। కా
శ నిష్కలంకరూప నిర్వి, కార మేరుధీర శూర వీర॥ మిశ్రం॥
పేశల ప్రద్యుమ్న పక్షివాహ, పీతవసనధారణ దేవ హృషీ।
కేశ వీరరాఘవదాసావన। క్షీరగిరినివాస తేనమోస్తు॥ శ్రీమతే॥

---

౭. తోడిరాగము- మధ్యతాళము.

పల్లవి॥ నారాయణచరణము। లేరా మన శరణము॥

అనుపల్లవి॥ వారిజాసనాది। వందితముల॥ నారా॥
చరణము॥ పరమభక్తుడౌ। ప్రహ్లాదునేలిన॥ నారా॥
౨॥ కారుణ్యముతో। కరిగాచిన శ్రీమ॥ న్నారా॥
౩॥ కొంచమటుకులనుదిని। మంచి సిరుల నొసగిన॥ నారా॥
౪॥ సతి ద్రౌపదిమానము। సభగాపాడిన॥ నారా॥
౫॥ దామెర్ల రాఘవ। దాసావన శ్రీమ॥ న్నారా॥

---

౮. నాటకురంజి రాగము- ఆదితాళము.

పల్లవి॥ కరుణజూడరా। వరరఘువీరా॥ కరుణ॥
అనుపల్లవి॥ పరమపురుష రమా, పతి నిను వేడిన। వరములొసగవిది, వాద
టరా॥ కరుణ॥
చరణము॥ వేమారు మ్రొక్కిరిన, దామెర్ల రాఘవు। ప్రేమనేల విడేమి, వే
సమురా। శ్యామల క్షీరగిరి, ధామ శ్రీసీతారామ। తామరసా
క్ష నీ॥ మిత్రం॥ మోమిటు జూపక, తానుసపడియెద, వేమిర
సామిగ, నామనవిటుల విని॥ కరుణ॥

౯. కాంభోజిరాగము- ఆదితాళము

పల్లవి॥ పరలోకసాధనమే। వోమనసా॥ పర॥
అనుపల్లవి॥ స్థిరచిత్తముతో నర, హరి కరివరదా। శరణు కేశవరమా। వ
రయని వేడిన॥ పరలోక॥
చరణము॥ అక్రూరపాలక, అమరవందితపద। చక్రాయుధాచ్యుత, చం
చలనిభచేల। వక్రరహిత రఘు, వర కామజనక। శక్రాది స
న్నుత, నక్రసుదహరణ॥ మిత్రం॥ విక్రమజిత సుర, విరోధిస
ముదయ। శక్రమణిసకాశా రాఘవయసవే॥ పరలోక॥

---

౧౦. కళ్యాణిరాగము- రూపకతాళము.

పల్లవి॥ నవజలధరదేహ శ్రీ। నాధా మాం పాహి॥ నవ॥
అనుపల్లవి॥ పవనతనయసేవిత మాం। పాహిపాహి తే నమో నమో॥ న॥
చరణము॥ నారాయణ నినే నమ్మితి, నాకాధిపేంద్రవినుత। రారా నను
దయజూడను, రాధాకేళీలోల। వేరెవ్వరి నేవేడను, వేణురవా
మోదివ్రజ। తారాధిపసదృశవదన, దామెర్లరాఘవపాల॥ న॥

---

౧౧. కమాంచి రాగము- ఆదితాళము.

పల్లవి॥ నేరామేమీరా దెల్పరా, నీరేజాక్షా నా॥ నేరా॥

అనుపల్లవి॥ కారణంబులేని కోపమేలర, కరుణించనుసమయమిపుడ నాయే
డ॥ నేరామేమీరా॥

చరణము॥ నారాయణా దామోదరా। నరసఖ కంస్తుభధర । పరమపురు
ష భవహర భవనుతనీ। చరణకమలపరిచారకుడనునా॥ నే॥ ౧॥

౨॥ ఎంతవేడిన నాపై కా, సింత కరుగదురనీ। దెంతకఠినహృదయ
మురా యిక నా, చింతదీర్చి చెంతజేర్చి బ్రోవర॥ నేరా॥

౩॥ ప్రేమతోబ్రోవకను, తామసపడుటేది నీ । నామమునకు లోప
ముగద యిపుడై, నా నన్నుకరుణించర రాఘవ॥ నేరా॥

౧౨॥ బిళాహరీ రాగము- రూపక తాళము.

పల్లవి॥ నిన్నేనమ్మినారా। నీరేజపత్రేక్షణ॥ నిన్నే॥

అనుపల్లవి॥ కన్నతండ్రివని, కరుణతో బ్రోతువని। నన్నుతాంగ నీకన్న వే,
రెవ్వక నేనెన్నజాను॥ నిన్నే॥

చరణము॥ కామజనక శ్రీ। కర కరుణాకర । దామెర్ల పీఠ రాఘవ, దాస
పోషక శౌరి॥ నిన్నే ॥ ౧॥

---

౧౩. నవరోజు రాగము- ధ్రువ తాళము.

పల్లవి॥ నను కరుణించవు, న్యాయాంటర । కనికరమున నను గనుగొని
హరి॥ నను॥

చరణము॥ పరిమళరంగపతీ మాధవ। భానుశతకోటిప్రభ శ్రీహరి॥ న॥ ౧॥

౨॥ కామిత మొసగుముకనక చేల। దామెర్ల రాఘవుదయనేలుము॥ న॥

---

౧౪. జంఝూటీ రాగము- ఆదితాళము.

పల్లవి॥ కావవే నీవు, కరివరదానను॥ కావవే॥

అనుపల్లవి॥ పావననిన్ను నే, పలుమరు వేడిన । పలుకకుండేది నా, పాప
మా శ్రీహరి॥ కావవే॥

చరణము॥ సామిగ నినుమది, ప్రేమనిల్పినవాడ। దామెర్ల రాఘవ, దాసు
డ శ్రీహరి॥ కావవే॥ ౧॥

౧౫. ఘరజురాగము- ఏకతాళము.

పల్లవి. రక్షించసమయము।వో।పక్షివాహ స్వామి, పక్షముంచి వేగ॥ ర॥

చరణము. ఘోరసంసారాబ్ధిలోజిక్కి। దారిగానలేక, తల్లడమొందితి॥ ర॥

౨॥ నీచుడను పాపినీ మీ। శ్రీచరణముల, సేవకృపజేసి॥ రక్షించ॥

౩॥ దాసానుదాసునిగా దయ। జేసి ప్రేమమీర, శ్రీవీరరాఘవ॥ ర॥

---

౧౬. బేగడారాగము- రూపక తాళము.

పల్లవి. ఎందుమెందు వెదకిన నీ, వందెయుందెయుందువనుచు। అందరం
దురందుకునను, సందియమొందింపకయ్య॥ యెం॥

చరణము. ఇందిరేశసుందరాంగ, వందారుమందార। నందనందనా హరి
ముచ్చి, కుందవరద కుందసురద॥ యెం॥

౨॥ చరములందు స్థిరములందు, తరుణులందు పురుషులందు। సుర
కిన్నరసిద్ధసాధ్య, గరుడోరగ ఖచరులందు॥ యెం॥

౩॥ గోవులు భూదేవులు తుల, సీ వనములు దేవళములు। పావన
ములు భక్త రాఘ, వావనములు వానియందు॥ యెం॥

౧౭. శంకరాభరణరాగము. రూపకతాళము.

పల్లవి. నిన్నుబొగడనెంతవాడ, నీచుండను నారాయణ॥ నిన్ను॥

అనుపల్లవి. అన్నిలోకములనేలు, సన్నుతానంతమహిమ॥ నిన్ను॥

చరణము. వేదంబులు వేదశిఖలు, నీదుమహిమబొగడలేక। పేదలై మరలు
చుండ। నేదిదిక్కు నాబోంట్లకు॥ నిన్ను॥

౨॥ హరచతుర్ముఖ ముఖాది, పురుషులె నినుబొగడలేక। కరము సి
గ్గుబడుచునుండ, మరి యితరుల జెప్పనేల॥ నిన్ను॥

౩॥ పిల్లలమాటలకు తండ్రి, తల్లులుల్లసిల్లునటుల। కల్లలైన నాపలు
కుల, నెల్లగొనుము రాఘవేంద్ర॥ నిన్ను॥

---

౧౮. బిలహరిరాగము. చాపుతాళము.

పల్లవి. నరకాసురభంజనా, త్వాంనమామి, నలినాయతలోచనా॥

అనుపల్లవి. పరమహంసమునీంద్రగణసుర, పాదపా, వేదపా- రాయణా
శౌరి నా- మనమునను వీడబాయదగునా॥ నరకా॥

౹ము. మందహాసనీలాంబుదరూపా, మహితసారా విగతపాపా। సుందర వదనా, కుందరదన। బృందావన మానిబృంద నిధానా॥

మి॥ పందెములనికమానురా, వందనములివిగోనురా। పొందుగా వీరరాఘవుని, పోషించరా భాషించరా॥ నరకా॥

౧౯. కమాచిరాగము. ఆదితాళము.

పల్లవి. కరుణించసమయమిపుడె బ్రోవరా, కనకచేల నను॥ కరు॥

అనుపల్లవి. ఖరానబ్రోవక, నిరాకరించిన। పెరదైవముల వేడనీతోడూ॥ క॥

చరణము. సా- రేకు నీపదయుగళమె నా, శరణమనుచు నమ్మితి। వేరుసేయమేరగాదు హరి కం- సారి చీర చేరరార నను॥ కరు॥

౨॥ సా- మిగ నీమముతోడుత నీ। నామమె మది దలచితినీ। పామరుడను నను గనుమీ। సామజవరదా॥ కరు॥

3॥ పంకజసంభవాదినుతమీ। నాంకజనకరాఘవ। శంకరపేట శ్రీ, సత్యనారాయణ। కింకరుడనన్ను కృపతో జూచీ॥ కరుణించ॥

---

౨౦. భైరవిరాగము. త్రిపుటతాళము.

పల్లవి. నిన్నుకీర్తించు యీనోట నేనితరుల। సన్నుతి సేయనురా॥

అనుపల్లవి. ఎన్నడైనగలదా, యేనుగపైనెక్కి। కన్నములో దూర, కర్మమా శ్రీహరి॥ నిన్ను॥

చరణము. హెచ్చైన అమృతము, యింటిలోనుండగ। పచ్చినీరుదాగ, పనియేమిరాసామి। కచ్చులోబంగారు, కడవోచికాసుకు బిచ్చమెత్తనేవడు ప్రేమించురాహరి॥ నిన్ను॥

౨॥ పంచభక్ష్యపర, మాన్నములుండగ। పాసిన కూడది, పనియేమిభక్షింప। పంచశరునిగన్న, పరమపురుష నిన్ను। పలుమారు వేడుచు, పాడుచు నాడుచు॥ నిన్ను॥

3॥ పరమపదము వేడ, కరుణింతువు నీవు। పరదైవము లిచ్చు, ఫలములస్థిరములు। నరులనుబాదుట, నాశనహేతువు। వర వైశాఖపుర ని, వాస శ్రీవేంకటేశ॥ నిన్ను॥

౨౧. సావేరిరాగము. ఆదితాళము.

పల్లవి. శ్రీసింహశైలనాథనను నీ। సేవకునిగ నేలుకొనుము మ్రొక్కెద॥ శ్రీ॥

అనుపల్లవి. ఆసతోడ నిన్ను జేరి వేడగ। నీసడించ న్యాయమటరనికిది । వా
వాదివందితపదపంకజ। వారాహలక్ష్మీనరసింహ॥ శ్రీసింహ॥

చరణము. మునురకశిపిబుడుతను కడునార్తిని। బోధ్రుమనుచు నిన్ను వేడ
మనమున। కనికరముదయించగ బిరబిరసా। తూతాకారమొంది
తివటయిటహరి॥ శ్రీసింహ॥

౨॥ కుందబృందమందమొందు దేహము। మందహాసమిందుసుందరా
నన। మందరిందు సేవించుటకైతగ । పొందుపడితి విందిరాధవా
హరి॥ శ్రీసింహ॥

౩॥ వేడవేడనాపై జాలిజెందు। నేడునాడు స్వప్నమందునీదయ।తో
డదర్శనమొసగితివి నీకీ। డేడ గానరాడు రాఘవావన ॥ శ్రీసిం
హశైలనాథ ననునీ। సేవకనిగ నేలుకొంటివిరిభళి॥ శ్రీసింహ॥

---

౨౨. తోడిరాగము. ఆదితాళము.

పల్లవి. శ్రీరాజగోపాలా నిన్నే, సేవింతునామనమున॥

అనుపల్లవి. కోరికలొసగి యేలుకొమ్మా నమ్మాకమిమ్మా॥ శ్రీరాజ॥

చరణము. శ్రీమీరవిజయనగర, సేవ్యుడవై వెలసిన। రామకళ్యాణగుణ, ధా
మ తారకనామ॥ శ్రీరాజ॥ ౧॥

౨॥ దామెర్ల వేంకటరాయు। ప్రేమనేలి తత్సుతుని। కామితమొస
గు పూర్ణకామా కామవిరామ॥ శ్రీరాజ॥

---

౨౩. బిళహరిరాగము. ఝంపతాళము.

పల్లవి. వేంకటేశునిగొలువ। సంకటములుదీరునే॥

అనుపల్లవి. పంకజనయనుని శ్రీహరి॥

చరణము. నూటెనిమిది తిరపతులలో, నేమైన శేషశిఖరి। కోటిజనులు గొ
లుచుచుండ, కొలువైయుండెడి శ్రీహరి॥ వేంకటే॥

౨. శాంతిబూనిదాసజనుల, పంతముమీర కరుణగన్గొని । సంతత
మును తిరపతిని యనంతుడై వెలయు రాఘవుని॥ వేంకటే॥

---

౨౪. పంతువరాళిరాగము. ఏకతాళము.

పల్లవి. దయలేదుగదా, నాపైని నీకు॥ దయలేదు॥

అనుపల్లవి. తరుణశశివతంస వందితపాద॥ దయలేదు॥
చరణము. పిలచి పిలచి విసికి వేసరిల్లితి। పలుకవేమి పంకజాక్ష శ్రీహరి॥ ద॥
౨. పతితుడననివీడనాడజూచెదో। పతితపావనత్వమెచట దాతువు॥
౩. జాలమేలతాళజాలనే నీ। పాలబడితినేలుకొనుము రాఘవ॥ ద॥

---

౨౫. దేవక్రియ రాగము. ఆదితాళము.

పల్లవి. బ్రోవరావిదితగునా। రామయ్యా రాను నను॥ బ్రోవరా॥
అనుపల్లవి. సావకాశముగాసిన్। సన్నుతిసేయగ। కావకపోవుట। కారాదురా నావిని॥ బ్రోవ॥
చరణము. అనుదినమునునిన్, మునుకొని పూజసేయ। వనరుహములవలె, దనరు నేత్రాల। ననుగనుగొన నా, మనమున మోదము। బెనగొన రాఘవాఖ్య। డనుమనవిని దెల్పిన॥ బ్రోవరావిది॥

---

౨౬. తోడిరాగము. రూపక తాళము.

పల్లవి. నారాయణ నారాయణ నారాయణ రారా॥
అనుపల్లవి. ఏరాననుదయజూడవి, దేరా మోహనాకార॥ నా॥
చరణము. సామగానలోల నిన్నే, చాల నమ్మినారా। హేమచేల తడవిదేల। మేలుకొనవిదేరా సామి॥ మిత్రం॥ రామాయని వేడిన నీ। మోముజూపవేరా। తామరసనయన రాఘవ, దాసపోష శేషశయన॥ నా॥

---

౨౭. సురటురాగము. ఆదితాళము.

పల్లవి. దీనశరణ్యా। దేవదేవా॥ దీ॥ అ॥ మానకనీసేవ, మరిమరి జేసిన। గాని నాపైని నీ, కరుణరాదేమె వో॥ దీన॥
చరణము. రక్కసితమ్ముడు, మొక్కినమాత్రనే। పెక్కుసిరులిడిన, ప్రేమ నాపైనేదేవా॥ దీన॥ ౧॥
౨॥ పతితుల బ్రోచుటే, పనిగల నీకు నన్। ప్రతిపాలించుట, భారమైతోచెనావా॥ దీన।
౩॥ పామరుడైన యీ। దామెర్ల రాఘవు। ప్రేమ నేలుకొనుమా। వోమహానుభావ॥ దీన॥

---

౨౮. శ్యామకళ్యాణి రాగము. చాపుతాళము.

పల్లవి. ఇంతకఠినహృదయమయిన। దెరుగనైతినో హరీ॥ యింత॥

అనుపల్లవి. సంతతమును నిన్ను వేదలంతునా ప్రార్థింతునా॥ యింత॥

చరణము. మున్ను కరినిగాచితివని, విన్నమాటలానుపట్టి। యిన్నిదినములో
మెనిన్ను। సన్నుతులు జేసితిగాని॥ యింత॥ ౧॥

౨॥ పాపములను బాపుదువని, ప్రాపుగోరి యున్న నన్ను। రాపు
సేయుటెల్ల నీ। కోపమా నాపాపమా॥ యింత॥

౩॥ ధరణిలో దామెర్ల వేంకట, దాసునిపుడు బ్రోవకున్న। పరు
వుదలతురేమినీవు। పరమపదనివాసుడవయిన॥ యింత॥

---

౨౯. గత్తు. నాదరామక్రియ రాగము. ఏకతాళము.

పల్లవి. రక్షించు శ్రీహరి రక్షించు। హరిననురక్షించు। కరుణనురక్షించు।
వేగమె రక్షించు। శ్రీహరిరక్షించు॥

అనుపల్లవి. పక్షపాతమెందుకురా హరి నను॥ రక్షించు॥

చరణము. చపలుడ హీనుడ అపరాధిని నను॥ రక్షించు॥ ౧॥

౨॥ రాతిని నాతిని కోతిని ఖ్యాతిగ, ప్రీతితోడరక్షించవెనన్నటు॥ ర॥

౩॥ శరణనువారిని కరుణనుబ్రోచెటి। బిరుదు పరమపురుష వరద
మరువక॥ ర॥

౪॥ గజరాజును ప్రహ్లాదుని బ్రోచిన, కనికరంబు నాపై జూపక
నిటు। అజహరాదివందిత నన్నేచుట। అన్యాయమన్యాయ మిక
నను॥ రక్షించు॥

౫॥ పామరుడను కూరుడ దుర్మార్గుడ। పాపినెందుబోయి వెదకిన
ను నను। ప్రేమమీర బ్రోచువారు నీకంటె మరెవ్వరంబుజా
క్ష వేగమె॥ రక్షించు॥

౬॥ దామెర రాఘవదాసుడ మొరకృతి। తప్పులెంచ మేరగాదు శ్రీ
హరి॥ రక్షించు॥

౭॥ దాసునితప్పులు, దండంబునసరి॥ రక్షించు॥

---

౩౦. కళ్యాణిరాగము. చాపుతాళము.

పల్లవి. ఎప్పుడు బిలచిన, మేలనోకో రావు॥ మె॥

అనుపల్లవి. ఒప్పులకుప్పమా। యెప్పత ప్పేమిర॥ మె॥

చరణము. బంగరుబొమ్మ శ్రీ, పద్మ నిన్నుగూడి। కౌంగలించి యెటు, కడలనీయదేమొ॥ యె॥ ౧॥

౨॥ భూమిదేవి నిను, పొందుగాగూడి। కామకేళిదేల, నాయెుర వినవా॥ యె॥

౩॥ నీలనిన్నుగూడి, కేళిదేలుచుండ। పాలుమాలితివా, పరాకుబడితివా॥ యె॥

౪॥ దామెర రాఘవ, దాసుని నన్నేల। సామి యింతజాల, మేమి నారాయణ॥ యెప్పుడు॥

ఏకప్రాసకీర్తనలు.

౩౧. దర్బారు రాగము. ఆదితాళము.

పల్లవి. పిలచినకోపమా, ప్రేమమీరనిన్ను నేను॥ పిలచిన॥

అనుపల్లవి. అలుకలెందుకునాపై, ఆదిదేవ రంగేశా॥ పిల॥

చరణము. జలరుహములబోలు, చరణములను నేను। వలగొని సేవసేయ, వాంఛించి పలుమరు॥ పిలచిన॥ ౧॥

౨॥ మొలకనవ్వులముద్దు, మోము నేనుజూడగోరి। పలుమారు వేడితే, పల్కవేమిరాసామీ॥ పిలచిన॥

౩॥ చలమేలరా నాపై, చాలమ్రొక్కినాగాని। అలరువిల్తుని గన్న, అంబుజాక్ష రాఘవేంద్రా॥ పిలచిన॥

౩౨. సావేరీ రాగము. ఆదితాళము.

పల్లవి. పాదారవిందములె గతియనుచు, పరమపురుష సతతము నమ్మితినీ॥ పాదార॥

అనుపల్లవి. భేదమెంచమేరగాదునను నీ, వాదరించకున్న నెవరు దిక్కులు। వాదమేల నేనినువిడువనికను, నీదుచిత్తమటుపైనాభాగ్యము॥ పా॥

చరణము. ఖేదమోదముల వలలో దగలిచి, భేదవాదముల భ్రమ గలుగజేసి। నీదుపాదభక్తిని మరపించుట, కాదుకాదు నీఘనతకుతగుపని॥ మిత్రం॥ నాదుమనవి వినరాద దయలేద, కాదసమయమివు

డు నన్నుబ్రోవను। వేదవేద్యజాలమేల తాళగ, రాదురా, రా ఘవా, వనా నీ॥ పా॥

---

౩౩. ఆరభిరాగము. ఆది తాళము.

పల్లవి. సారంబులేనిసంసార, వారిధిలో ననుబారవైచి। తేరకాని బ్రోలె నూరకుండుట, మేరగాదురా పరమాత్మ॥ సారంబు॥

చరణము. నారంబునీకు తానకంబట, నారంబునకునీవు స్థానమట। నారాయణుడవట కారుణ్యము, నైసర్గికంబట నాథనాథ॥ మిత్రం॥ నారసింహ కేశవ దామోదర, మారజనక మాధవ మధుసూదన। వారిజాక్ష పద్మనాభ శ్రీధర। పరాత్పరా, రమావరా, రఘువర॥ సారంబు॥

---

౩౪. హిందుస్తానీ భైరవిరాగము. ఆదితాళము.

పల్లవి. ఏమిజేసినాను। రామ నేరము నేను॥ ఏమి॥

అనుపల్లవి. సామిని న్నేగోరి, చాల వేడితీగాని॥ ఏమి॥

చరణము. మోమెత్తిచూడవు, ముచ్చటలాడవు। వేమారు బిలువ నీ, వేను యిటురావు॥ ఏమి॥

౨॥ మోమాటమూలేక, నామీదకోపమా। యేమిరా యీరీతి, యేనాటినీతిరా॥ ఏమి॥

౩. దాశరధిరాఘవ, దాసునిప్రేమబ్రోవ। తామసమేలరా। తగదురనీకిది॥ ఏమిజేసి॥

---

౩౫. బిళహరిరాగము. త్రిపుటతాళము.

పల్లవి. ఎంత వేడినాగాని, పంతమేలరాసామి। సుంత మోము జూప నీ, సొమ్మేమిపోనురా ని॥ న్నెంత వేడినా॥

చరణము. చింతలెల్లదీర్చినన్, చేరదీయవేమిరా। యింతకోపమేల నే, నేమిజేసినానురా ని॥ న్నెంత॥

౨॥ దంతిరక్షకా నను, సంతరించువెల్ల నీ। కెంతమాత్ర మిందుకు యేలమందెమేలము ని॥ న్నెంత॥

౩॥ రంతులేలజేసేవు, రామరామ దీనుడన్। వింతచూపుజూడకు, వీరరాఘవార్చితా ని॥ న్నెంత॥

౩౬. హిందుస్తానీ భైరవి రాగము.

పల్లవి. కరుణించరావదేమిసామి, కనికరములేదా॥

అనుపల్లవి. శరణన్నఁబ్రోవకున్ననీకు, జగతి నపవాదా। హరి॥ కరు॥

చరణము. పరమాత్మ వేడుకున్న నాతో పల్కవేమిరా। కరుణించసమయ
మిపుడు నాపై। కాంక్షయేలరా। హరి॥ కరు॥ ౧॥

౨॥ శరణన్న విభీషణుని ప్రేమ, సంతరించవా। హర్షించి ద్రౌపదికి
ని మాన, హానియుడుపవా। హరి॥ కరు॥

౩॥ కరిరాజుగాసిఁజెంద మకరి, శిరముద్రుంచవా। వర భక్తుడైన ప్ర
హ్లాదు, వాంఛలొసగవా। హరి॥ కరు॥

౪॥ రార దామెర్ల వీర, రాఘవార్చితా, నా। కోరికల నొసంగ
యేలుకొనవె యచ్యుతా। హరి॥ కరు॥

---

౩౭. యమునాకళ్యాణి రాగము. జాతిస్వరం- యమకం- ఏక తాళము-

పల్లవి. వారిజాక్షమాధవనే। కోరినకోరికలీరా మేరుధీర॥ వారి॥

చరణము. గారడంబులేలర నా। నేరములేరుట మేరా ధరోద్ధార॥ వా॥

౨॥ వేరుసేయబోకురసన్। సారెసారె చూరకుర చేరరార॥ వారి॥

౩॥ వీరరాఘవార్చిత సం। సారపారావారోద్ధార మారాకార॥
వారిజాక్ష మాధవ నే॥

---

౩౮. బెహాగు రాగము. ఏకతాళము.

పల్లవి. నారాయణానిను, ననుదినమును వేడ । గారవించి నను, కనికర
మున జూడవదేర సామి॥ నా॥

అనుపల్లవి. ఆరసి యా ప్రహ్లాదు నహల్యను। వారణరాజును వరుసనేలితే।
యేరీ నీసరియెందైనగలరె। కోరిభజించినకొంగుబంగారట॥ నా॥

చరణము. మారాకారా మాటలాడవదేర। క్రూరచిత్తుడనని, కోపంబట
రా। సారెకునిను నే సన్నుతిసేయగ। నూరకుంట నీ॥ మిత్ర॥ ఉ
చితంబటరా సుచికుందవరద। సచరాచరముల సదయముబ్రో
తువు। విచలాత్మకుడగు, వీరరాఘవుని। ప్రచురమగునయనను, పా
లించవేర॥ నారా॥

కఠిన తాళములు.

౩౯. కళ్యాణిరాగము. కురుజంపెతాళము.

పల్లవి. శ్రీజానకీరమణ। శ్రితజనావననిపుణ। రాజారిమదహరణ। రాజీ
వదళనయన॥ శ్రీజానకీ॥

చరణము. కోమలారుణచరణ। కుమతిసంహారణచణ।స్వామిన్ విహార మమ
చ। స్వాంతేనిశంముదా। దామెర్ల రాఘవం। తారయసుధీరమ
ణ। రామసద్గుణగణో। ద్దామ తారకనామ॥ శ్రీజానకీ॥

---

౪౦. బిళహరిరాగము. ఖండజాతి మటిమతాళము- చాపు.

పల్లవి. శ్రీరామామరపూజిత పాదకమలయుగ పాలయ। కారుణ్యా
బ్ధే పూర్ణచంద్రవదనా మాం॥ శ్రీ॥

చరణము. సాకేతాధిప సరససుగుణ ఖలదనుజవిరామ। కాకుత్థ్సాన్వయ
వార్ధిసోమ కమలానాధ॥ శ్రీ॥ ౧॥

౨॥ కుందసుందరరదన మమహృన్మందిరే సదా। ఇందిరేశ సునివ
స సేవకబృందమందార॥ శ్రీ॥

౩॥ హరకోదండవిఖండనచణ హరిహయాది సేవిత। శరణమేమి దా
మెర్ల వీరరాఘవ దాసోహం॥ శ్రీ॥

---

౪౧. కళ్యాణిరాగము- త్రిశ్రజాతి మటిమతాళము.

ల్లవి. శ్రీరమాలోల।కౄరజనకాల।సారతమశీల।సూరిగణపాల॥ శ్రీ॥

రణము. నారదాదినుత। కారుణ్యచరిత। నారాయణ సిత। వారిరుహనే
త్ర॥ శ్రీరమాలోల॥

---

౪౨. ముఖారిరాగము. త్రిశ్రజాతి ధ్రువతాళము.

పల్లవి. కనికరములేక నన్ను। కష్టపెట్టమేరా॥

అనుపల్లవి. మనవిజేసినాగాని। మాటాడవేరా॥ కనికరము॥

చరణము. వీరరాఘవదాసుని। వేడుకబ్రోవవేరా। రార వైశాఖపుర। ర
మ్య సీతారామ॥ కనికరము॥

---

౪౩. తోడిరాగము- సప్తతాళములు-

ప॥ త్రిపుట॥ అంజనీతనయ నిను వేడన। న్నాదరించవేర సామి నేరమేమిఁ
దెల్పుమివేగ॥ నంజనీ॥

చ ౧॥ ఆది॥ వారధిలంఘించి। వనపాలకులదు్రించి। శ్రీరాముల మది రం,
జిల్లజేసిన తండ్రి వో॥ అంజనీ॥

చ ౨॥ రూపక॥ సీతాపతిచరణాంబుజ। సేవామృత పాన లోల। పాతకము
లదు్రించి నన్ను। పాలించుము సుగుణమణిఖనీ॥ అంజనీ॥

చ ౩॥ ధు్రవ॥ ధరణిజాతపరమాప్తా నీ। సురుచిరమగురూపము నేనిపు। డ
రయ గోరితిని నామో్రలకు॥ మిశ్ర॥ నరుగుదెంచి కరుణజూ
చివెరవుదీర్చి వరములిచ్చిబో్రవుము శ్రీ॥ అంజనీ॥

చ ౪॥ మఠ్య॥ కరుణాకర నేనీ। చరణము లేగతియని। శరణంటిని కాపా
ర నేనోరులవేడరా॥ అంజనీ॥

చ ౫॥ జంపె॥ ఆసించి నినువేడ। నభిమానమేలేక। యీసడించినను నీ। కీధిచు
లకదనముగద శ్రీ॥ అంజనీ॥

చ ౬॥ ఖండ। శ్రీరామపాదారవింద। సేవకాధముడౌ దామెర్ల। వీరరాఘ
జాతి అట॥ వు నేలనీకిది। విన్నాణమయిన తరిగదర॥ అంజనీతనయ॥

శ్రీమహాలక్ష్మీస్తుతి కీర్తనలు.

---

౪౪. సింధుకన్నడారాగము- ఏకతాళము.

పల్లవి. కన్నతల్లి వేగ, కరుణజూడవే॥ అ॥ మన్ననతో నీ, మగనితోడ దె
ల్పి నన్॥ గన్న॥

చరణము. తప్పులెన్నియున్న, నొప్పుసేయవే। అప్పకోపగింప। నాదరించ
వే॥ కన్నతల్లి॥ ౧॥

౨॥ రామరామ యింత, రవ్వలేలనే। పామరుండనాపై। పక్షముం
చవే॥ కన్న॥

౩॥ ఆశతోడనుంటి। మోసపుచ్చకే। శ్రీశురాణినా। దోసమెంచకే॥ క॥

౪॥ ఎంతోవేడుకున్న। పంతమేలనే। నా। చింతదీర్చినను। చేరదీయ
వే॥ కన్న॥

౩॥ వీరరాఘవుని, వేగబ్రోవవే। కూరిమితో వాని। [illegible]

౪౫. శ్రీరాగము. రూపకము.

పల్లవి. తల్లినీవు పేక్ష సేయ, తండ్రికెటుల నెనరుగలుగు॥

అనుపల్లవి. పిల్లలపై జాలిగొనుట, తల్లులదే నన్ను గన్న॥ తల్లి॥

చరణము. కల్లలాడితైమైనగాని। పిల్లలనేరములు దాచి। వల్లబూచి మగనితో
డ। మెల్లగా శిఫార్సు సేయు॥ తల్లి॥

౨॥ కడలి పరమపదమువిడచి। బుధుతల రక్షించుకొరకు। పుడమిని
శ్రీరంగముననుఁ। ఒడయునితో వెలసినట్టి॥ తల్లి॥

౩॥ పతితుడనని నన్నువిడువ। పాడియె నీచరణకమల। పతితుని రా
ఘవుని సుతుని- భాతి బ్రోవవలెనుగాని॥ తల్లి॥

---

౪౬. శంకరాభరణము. రూపకము.

పల్లవి. పాలకడలిపట్టినాడు। భయముబాపవే॥ పాల॥

అనుపల్లవి. చాల నేరములు జేసితి। శరణుశరణు క్షమాజలధి॥ పాల॥

చరణము. బాలురు నేరములుసేయ। భయము జెప్పుదురుగాని। యీలాగు
నవిడుతురటవె। యెచటనయినకన్నతల్లి॥ మిత్రం॥ జాలంబేలను
యిక న। న్నేలుటకిది యేసమయము। నీలవర్ణు ముద్దుగుమ్మ। నీసు
తుండగానటమ్మ॥ పాలకడలి॥

౪౭. సురట రాగము. అటతాళము.

పల్లవి. శ్రీశ్రియఃపతికిని, శ్రీభూనీళలకును మంగళం శుభమంగళం॥

అనుపల్లవి. ఆశ్రితపోషణదీక్షాతత్పరులకు మంగళం జయమంగళం॥ శ్రీ॥

చరణము. అనంతగరుడ విష్వక్సేనులకును మంగళం శుభమంగళం।
సానందముగనుండు సుదర్శనులకును మంగళంజయమంగళం॥ శ్రీ॥

౨॥ చండాదిద్వారపాలకసంఘమునకును మంగళం శుభ మంగళం।
నిండుకొలువునుండు నిత్యసూరులకు మంగళంజయమంగళం॥ శ్రీ॥

౩॥ పరాంకుశ పరకాలాదులకును మంగళం శుభ మంగళం।
పరమభక్తిని యతివరస్వాచార్యులకునుమంగళంజయమంగళం॥

౪॥ పరమపదమునందు వేంచేసియుండునాబాలగోపాలముకు మం

శం॥ ధరవీరరాఘవ దాసవి ... డు మంగళంజయమంగళం॥

౪౮. అఠణారాగము. ఆది తాళము.

పల్లవి. శ్రీమ ... రాయణునకు లక్ష్మీ। భామామణికిని మంగళం॥

అనుపల్లవి. కామజనకునకు కమలకు శ్యామల। గాత్రునకును కమల్లా ... త్యము॥ శ్రీమన్నారాయణు॥

చరణము. నారదనుతునకు, నారదవేణికి, వారణత్రాతకు మంగళం। మారజననికిని మంగళకరునకు, సారసముఖికిని మంగళం॥ శ్రీ॥

౨॥ ఆదిశేషునకు గరుడునకాళ్వా, రాదులకును శుభమంగళం। సాదరమతులై భక్తులబ్రోచెడి సంయమివరులకుమంగళం॥ శ్రీ॥

౩॥ దామెర్ల వీరరాఘవ దాసుని, తరింపజేసేటందుకై। శ్రీమీరగ శ్రీరంగపురమునను, సేవ గలుగజేయనవతరించిన॥ శ్రీ॥

౪౯. ధన్యాసిరాగము. ఆదితాళము.

పల్లవి. పవళించవయ్యా, పరమపురుషా హరీ॥ పవ॥

అనుపల్లవి. యువతులిరుగడల, నూడిగముసలుప। సవతులేని ప్రాభవ మ లరగనీవు॥ పవ॥

చరణము. కమల నీచరణ, కమలములొత్తగ। శ్రమమెడల ఫాదు, శారీతి ని నీవు॥ పవ॥

౨॥ నీలమదువుల, న్దివ్యగ వేడుక। చాలనారదుడు, సంగీతము బా డ॥ పవ॥

౩॥ భాసమాన రంగమందిరాంగణ । వాస వీరరాఘవదాస పోష కా॥ పవళించవయ్యా॥

౫౦. శహనారాగము. ఆదితాళము.

పల్లవి. జోలాబాడీన యీజాల, మేలా శ్రీలక్ష్మీలోల॥

అనుపల్లవి. చాలాప్రొద్దుబోయెను। లీలానిదురించవేల॥ జోలా॥

చరణము. భక్తపాలనముజేసి, ప్రణతులుగొన్ననిన్ను । ముక్తాహారములు గల, ముద్దుతొట్లలోనుంచి॥ జోలా॥

౨॥ సకలలోకములను, సంరక్షణముజేసి। అకలంకకీర్తి।
న నిన్ను లాలించి॥ జోలా॥

౩॥ దామెర్ల వీరరాఘవ, దాసునితోడగూడి। ప్రేమమీరగ నాడి,
ప్రియము లొసగితివిగద॥ జోలా॥

---

౫౧. సురటురాగము. ఆదితాళము.

పల్లవి. లాలీ శ్రీమన్నారాయణా। భక్తరక్షణ। శీల సుందరచరణ। క
ళ్యాణసుగుణ॥ లాలీ॥

అనుపల్లవి. లాలీ శ్రీభూమీనీలా। లోలా రాక్షసనిచయ। కాలా సజ్జనపా
ల। నీలవర్ణ వనమాలి॥ లాలీ॥

చరణము. రవ్వసేయక పవళించు। నీకుబంగారు। మువ్వలపేరుజేయింతు।
కాళ్లకుమంచి। రవ్వలందియలు నేనుంతు॥ ఇవ్వేళ నీకు పాలు।
బువ్వతెమ్మనేవు యిది। యెవ్వారు విన్నాగాని। నవ్విపోరా నా
తండ్రి॥ లాలీ॥ ౧॥

౨॥ నన్నుగన్నయ్యాబజ్జోరా। బూచీవచ్చేరా। అన్నా అల్లర మాన
రా। యెంతవూచినా। వెన్నుడ కింకయేలరా॥ కన్నెలతోడపా
న్న। గున్నల దరిని లేత, వెన్నెలలో నాడితి। వింకా చాలదా
శౌరి॥ లాలీ॥

౩॥ దామెర్ల వీరరాఘవ। దాసునేలిన। కామజనక మాధవ। లీలా
వినోద। కామాదివైరిసంహారా॥ నామాట వినవా విజయ। నగ
రి హుకుముపేట। శ్రీమీర వెలసినట్టి। శ్రీశారాజగోపాల॥లాలీ॥

---

౫౨. భూపాళరాగము. త్రిపుటతాళము.

౧. మేలుకొనుశ్రీరంగనాయక। మేలుకొనుముక్తిప్రదాయక। మేలుకో
నుబ్రహ్మాండనాయక।మేలుకొనవయ్యా॥ రంగా మేలుకొనవయ్యా॥

౨. తెల్లవారగవచ్చె దివ్వెలు। తెల్లబారెను తారహారము। లెల్లచల్లగ
నాయె పవనుడు। చల్లగావీచెన్॥ రంగా॥

౩. చుక్కబొడిచెను తామ్రచూడము।కొక్కొరోయనికూయసాగెను।
పక్కిగుంపులరొదలుచెలగెను। భవ్యమేలుకొనరే॥ రంగా॥

౪. తమ్మిలెల్లను బూయసాగెను। తుమ్మెదలు ఝుమ్మనుచు మోగెసె

...కమ్మవిల్తుని తండ్రి లోకము। గావ మేల్కొనరే॥ రంగా॥

౫. వేదవేత్తలు బ్రాహ్మణులు కా, వేరి జలముల గ్రింకి యర్ఘ్యము।
సాదరముగా నిచ్చుచుండిరి। స్వామి మేలకొనరే॥ రంగా॥

౬. దివిపురందర హరముఖాఖిల। దేవగణములు నుతులు సల్పుచు। అ
వసరముకై వేచియున్నా। రయ్య మేల్కొనరే॥ రంగా॥

౭. హేమకలశసుగంధజలవ్ర స్వాములమరిచియుంచిరిదిగో। స్వా
మిలీలాదంతధావన। స...మయ్యేన్॥ రంగా॥

౮. భానుడుదయంబాయె భ...లు। మానుగా కైంకర్యలోలత। దీన
లై కనిపెట్టియుండిరి। దేవ మేలకొనరే॥ రంగా॥

౯. కామధేనువు గజముసశ్వము। స్వామిపాత్రతఃకాలసేవకు। నీమవె
డలక నిలచియున్నవి। నిద్రమేల్కొనరే॥ రంగా॥

౧౦. వీరరాఘవదాసు డెదుటను। వేడకొనద్దముబూని సేవను। కోరియు
న్నాడయ్య మహిషుల। గూడిమేలకొనరే॥ రంగా॥
మేలుకొను శ్రీరంగనాయక॥ మేలుకొను బ్రహ్మండనాయక॥

శ్లో॥ మంగళం భగవన్విష్ణో మంగళం మధుసూదన। మంగ... పుండరీ
కాక్ష మంగళంగరుడధ్వజ॥ నీలాచలనివాసాయ నిత్యాయపరమా
త్మనే। సుభద్రాబలభద్రాభ్యాం జగన్నాథాయ మంగళం॥

శ్లో॥ ఉపనయతుమంగళం నస్సకలజగన్మంగళాలయశ్శ్రీమాన్। దినకర
కిరణనిబోధిత నవనలినదళనిభేక్షణో రామః॥

సమాప్తము.